www.peoplesnews.in

హైదరాబాద్ **పీపుల్స్ న్యూస్** దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 44 సోమవారం, జూన్ 29, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

- నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్
- రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ



**నల్లగొండ,జూన్ 28:** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్బీసీ–డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ. 1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో

మిగతా2లో...

# ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం


- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్ల తగ్గించాలని, ఇంధన

మిగతా2లో...

# హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**హైదరాబాద్, జూన్ 28:**సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు

మిగతా2లో...

# తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్
- శంషాబాద్‌లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం
- మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్‌గా ప్రారంభం



**శంషాబాద్, జూన్ 28:**పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి

మిగతా2లో...



# పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జూన్ 28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి

మిగతా2లో...

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

- చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి
- హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,జూన్ 28:**పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మిగతా2లో...

# రాష్ట్రంలో విస్తారంగా వర్షం

- ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన
- నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం
- వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన


2లో

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం
- 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత
- 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2లో


2లో

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం
- జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు
- ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో రైతు నాయకుల గృహ నిర్బంధం
- తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన

## ఎస్ఎల్ బీసీ – డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. **ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. **రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు** రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. **మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం** మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**వికారాబాద్, జూన్ 28:** బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?ుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమఅన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**న్యూఢిల్లీ,జూన్ 28:** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహా పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష?, పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ, జూన్ 28:** సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి. ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్శిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

## ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## తెలంగాణలోనూ వస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం



**హైదరాబాద్, జూన్ 28:** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి. టీజీడీపీఎస్ నివేదిక ప్రకారం అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు రావినూతల(ఖమ్మం) 8 సెంటీమీటర్లు, జానకంపేట(నిజామాబాద్) 7.8 సెంటీమీటర్లు, మాల్యాల్(జగిత్యాల) 7.78 సెంటీమీటర్లు, తాటికొండ(జనగాం) 7.6 సెంటీమీటర్లు, మోస్ర(నిజామాబాద్) 7.45 సెంటీమీటర్లు, సిరికొండ(నిజామాబాద్) 7.43 సెంటీమీటర్లు, తూంపల్లి(నిజామాబాద్) 7.33 సెంటీమీటర్లు

# భరత్ నగర్ కాలనీలో స్థానిక సమస్యలపై పాదయాత్ర

■ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం





**బాలానగర్ జూన్ 29 (పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ కాలనీలో ఆదివారం ఉదయం స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విస్తృత పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడిన సంఘం ప్రతినిధులు, వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న అంతర్గత రోడ్ల దుస్థితి, శానిటేషన్ సమస్యలు, వీధి దీపాల కొరత, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు వంటి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అనేక అంశాలను పరిశీలించారు. ఆయా సమస్యలను గుర్తించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులతో చర్చించి చర్యలు తీసుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ఓటరు నమోదు కార్యక్రమంపై కూడా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని వివరించారు. యువతతో పాటు కొత్తగా అర్హత పొందిన వారు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇదే సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న తల్లిదండ్రులతో మాట్లాడి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి కుటుంబం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, భరత్ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో కాలనీని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సంక్షేమ సంఘం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, మూర్తి బాబు, నరేష్ కుమార్, మధు, వెంకటేష్ యాదవ్, రత్నారావు, భిక్షపతి గౌడ్, బుచ్చిబాబు, డేవిడ్, లక్ష్మీ, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

# బాలానగర్‌లో దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

■ ఇద్దరు నిందితుల అరెస్ట్, రూ.7,100 నగదు స్వాధీనం



**బాలానగర్ జూన్ 29 (పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలానగర్ పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి దోపిడీ కేసును ఛేదించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దోపిడీ సొమ్ములో భాగమైన రూ.7,100 నగదును స్వాధీనం చేసుకున్నారు.సీఐ నరసింహ రాజు తెలిపిన వెల్లడించిన వివరాల ప్రకారం, జూన్ 27 ఉదయం సుమారు 8:10 గంటలకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ జహీర్ కాలనీకి చెందిన మహ్మద్ మౌలానా (60) అనే కూలీ బాలానగర్‌లో తనపై దోపిడీ జరిగినట్లు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో, కాషినోళ్ల నవీన్ అలియాస్ బెండ్ నవీన్ (37), మహ్మద్ జహంగీర్ అలియాస్ బాబా అలియాస్ గోరే జహంగీర్ (32) అనే ఇద్దరు ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దోపిడీ చేయాలని ముందుగానే పథకం రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో జూన్ 26 రాత్రి సుమారు 9:30 గంటలకు బాలానగర్ నర్సాపూర్ క్రాస్‌రోడ్‌లోని తాజ్ గ్రాండ్ హోటల్ సమీపంలోని బస్‌స్టాప్ వద్ద బస్సు నుంచి దిగిన బాధితుడిని లక్ష్యంగా చేసుకున్నారు. పథకం ప్రకారం, జహంగీర్ బాధితుడి వద్దకు వెళ్లి బీడీ అడిగి మాట్లాడుతుండగా, నవీన్ బాధితుడి జేబులో నుంచి రూ.11,500 నగదును బలవంతంగా లాక్కున్నాడు. బాధితుడు అడ్డుకునేందుకు ప్రయత్నించగా, జహంగీర్ అతనిపై దాడి చేశాడు. అనంతరం ఇద్దరూ అక్కడి నుంచి పరారై, దోపిడీ చేసిన నగదును తమ మధ్య పంచుకున్నారు.పోలీసుల దర్యాప్తులో నిందితుల ప్రమేయం స్పష్టంగా నిర్ధారణ కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.7,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# మాదిగ, ఉపకులాల, పిల్లల తల్లిదండ్రులు పిల్లల చదువుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

■ వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి.





**వరంగల్ /నర్సంపేట/ఖమ్మం/జూన్28/(పీపుల్స్ న్యూస్)** మాదిగ మరియు మాదిగ ఉపకులాల పిల్లల తల్లిదండ్రులు వారి చదువులు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఆసన్నమైనదని ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు వరంగల్ నర్సంపేట మండల పరిధిలోని ముతేజిపేట మరియు గురజాల గ్రామాలలో ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ల బాధ్యులు చిన్నపల్లి సాయికుమార్ మరియు కాకి అనిల్ మాదిగల అధ్యక్షతన జరిగిన ఆయా గ్రామాల విద్య చైతన్య సదస్సులలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ కుల సమాజంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమాల రథసారథి మహాజననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లకు పైబడి అనేక పోరాటాలు నిర్వహించి ఎస్సీలలోని 59 కులాలకు సామాజిక న్యాయం దక్కేంతవరకు జరిగిన ఈ సంగ్రామంలో తుదకు భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జీల ధర్మాసనం తీర్పును అనుసరించి మాదిగ మాదిగ ఉపకలాలకు 9% రిజర్వేషన్ మాలలకు ఐదు శాతం మరింత వెనకబడిన కులాలకు ఒక శాతం రిజర్వేషన్ సౌకర్యాలను కేటాయించడం జరిగినది ఉద్యమ కాలంలో అనేక నిర్బంధాలను అవమానాలను తట్టుకొని చివరకు మాదిగ విద్యార్థులు మరియు ఉద్యమకారులు ప్రాణ త్యాగాలకు కూడా ఒడిగట్టి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ చట్టబద్ధను సాధించుకోవడం జరిగింది ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలని అది కేవలం విద్యతోనే సాధ్యమవుతుంది తప్ప మరొకటి కాదని అందుకు విద్యార్థిని విద్యార్థులు వారి చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి జులై 7 నాటికి 32 వ సంవత్సరంలో అడుగుతున్న శుభ సందర్భంలో జిల్లాలోని మాదిగ పల్లెల్లో మాదిగ బస్తీల్లో మాదిగ ఉపకులాల పల్లెలో బస్తీల్లో ఆయా బస్తీలలో పల్లెల్లో జెండా దిమ్మెలు లేని ప్రాంతాలలో ప్రత్యేకంగా జెండా దిమ్మలను నూతనంగా నిర్మించుకొని జూలై 7వ తేదీన 32వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ సదస్సులలో ఆయా గ్రామ కమిటీల బాధ్యులు కాకి సతీష్ మాదిగ,రాజు మాదిగ, జంపయ్య మాదిగ, కోటయ్య మాదిగ,రవి మాదిగ,కోమల క్రాంతి, పుష్పవతి, సీత, నరసయ్య, సిహెచ్ రాజు, సుధాకర్, సదానందం, కత్తి వెంకటయ్య, జి చిన్న, పి సురేఖ, ప్రేమమాదిగ, పాల్గొన్నారు.

# బాలానగర్‌లో దౌర్జన్యాలకు పాల్పడుతున్న రౌడీ షీటర్ అరెస్ట్

■ బెదిరింపులతో లక్ష రూపాయలకు పైగా వసూలు

■ సీఐ నరసింహా రాజు



**బాలానగర్ జూన్ 29 (పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్న ఓ వ్యక్తి నుంచి లక్ష రూపాయలకు పైగా అక్రమంగా వసూలు చేసిన రౌడీ షీటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాల్ డీటైల్ రికార్డుల (సీడీఆర్) విశ్లేషణ ఆధారంగా నిందితుడిని జూన్ 26, 2026 రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్‌లోని ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరసింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్‌కు చెందిన ఫిరోజ్ ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తాను బాలానగర్‌లో ఉన్న తన స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. 2026 జనవరిలో మల్కాపురం సందీప్ గౌడ్ తనకు ఫోన్ చేసి, నాలా పక్కన అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేశానని, ఆ ఫిర్యాదును ఉపసంహరించుకోవాలంటే రూ.50,000 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. భయంతో ఫిరోజ్ ఖాన్ ఫోన్‌పే ద్వారా రూ.22,000 పంపించారు.అనంతరం 2026 జూన్‌లో మళ్లీ సంప్రదించిన సందీప్ గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులను తన పలుకుబడితో ప్రభావితం చేయగలనని చెప్పి మరింత డబ్బు తీసుకున్నాడు. అదే సమయంలో అక్రమ నిర్మాణంపై మరోసారి ఫిర్యాదు కూడా చేశాడు.ఫిరోజ్ ఖాన్ దీనిపై ప్రశ్నించగా, నిర్మాణ పనులు ముందుకు సాగకుండా అడ్డుకుంటానంటూ బెదిరించాడు. దీంతో రాజీ చేసుకోవాలనే ఉద్దేశంతో జూన్ 11న ఫోన్‌పే ద్వారా రూ.30,000 పంపించగా, అతని స్నేహితుడు లతీఫ్ కూడా ఫిరోజ్ ఖాన్ తరఫున మరో రూ.30,000 పంపించాడు. జూన్ రెండో వారంలో మళ్లీ డబ్బు డిమాండ్ చేయడంతో విసిగిపోయిన బాధితుడు బాలానగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఇప్పటివరకు బెదిరింపులు, దౌర్జన్యాల ద్వారా నిందితుడు బాధితుడి నుంచి రూ.1 లక్షకు పైగా అక్రమంగా వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అరెస్టయిన నిందితుడు మల్కాపురం సందీప్ గౌడ్ (37). తండ్రి గోపాల్ గౌడ్. వృత్తి డ్రైవర్. బాలానగర్ అంబికా కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై ఇప్పటికే రౌడీ షీట్ నమోదై ఉంది.నేరం చేసే విధానం నిర్మాణ పనులు చేపడుతున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, తాను రౌడీ షీటర్‌నని, అధికారులపై తనకు ప్రభావం ఉందని బెదిరిస్తూ అమాయకుల నుంచి అక్రమంగా డబ్బు వసూలు చేయడం నిందితుడి నేర పద్ధతిగా పోలీసులు గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

■ మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలి

■ మత్తు పదార్థాలపై పోలీసులకు సమాచారం అందించాలి

■ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్యాల సీఐ దగ్గు మల్లేష్




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 28( పీపుల్స్ న్యూస్)** ప్రస్తుతం సమాజంలో పెనుభూతంగా మారిన మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించేందుకు యువత, విద్యార్థులు సరిహద్దుల్లో పోరాడే సైనికుల్లా కదలాలని చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల సర్కిల్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల విద్యాసంస్థల్లో, గ్రామాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అవగాహన సదస్సులను నిర్వహించి డ్రగ్స్ రహిత ప్రాంతంగా చిట్యాల సర్కిల్ ను తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి “డ్రగ్స్ వద్దు..ఆరోగ్యమే ముద్దు” అంటూ వారితో ర్యాలీలు నిర్వహించి..నినాదాలు చేయించామని తెలిపారు. యువత క్షణికావేశంలో లేదా సరదా కోసమో మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ ఉజ్వల భవిష్యత్తును అందకారం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ విక్రయాలు, రవాణా వినియోగం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి జీవితాలను చిక్కుల్లో పడేసుకోవద్దన్నారు. విద్యార్థులు కేవలం చదువులపైనే శ్రద్ధ పెట్టాలని, ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి నడుం బిగించాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై సమాజంలోని ప్రతి వర్గం నిరంతరం చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మత్తుకు బానిసలైతే ఆయా కుటుంబాలు ముఖ్యంగా కన్న తల్లులు అనుభవించే వేదన వర్ణనాతీతమన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు ఆమడ దూరంలో ఉంటూ, దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడమే కాకుండా, ఇతరులను సైతం చైతన్య పరచాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం యువత బాధ్యతయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఉరుములు, మెరుపుల వర్షంలో చెట్ల కింద ఉండొద్దు

■ మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్



మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 28(పీపుల్స్ న్యూస్ )
ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సమయంలో ప్రజలు చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల వద్ద ఉండకూడదని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ ప్రజలకు సూచించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉంటే పిడుగు పడే ప్రమాదం తో పాటు, విద్యుత్ షాక్ కు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షం సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.

# రెండు రాష్ట్రాల్లోనూ.. అగ్రకులాల ఆధిపత్యం..

■ ఫీజు రీయంబర్స్మెంట్ రద్దుకు కుట్ర చేస్తున్నారు

■ పాత్రికేయుల సమావేశంలో వేముల మహేందర్ గౌడ్ వెల్లడి



మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 28 (పీపుల్స్ న్యూస్)
రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అగ్రకులాల ఆధిపత్యమే కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడించారు. ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే బీసీలకు ఎక్కువ అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినప్పటికీ, వచ్చిన తెలంగాణలో పిడికెడు శాతం లేని అగ్రకులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యేల సంఖ్య 24 మంది ఉంటే..తెలంగాణ రాష్ట్రం వచ్చాక 19 మంది అయ్యారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐదుగురు బీసీ మంత్రులు ఉంటే..ప్రస్తుతం ముగ్గురే ఉన్నారని తెలిపారు. 2008లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా అమలు చేశా రని, తెలంగాణ వచ్చాక పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. పథకం అమలుకోసంరాష్ట్రప్రభుత్వం పైబీసీసంక్షేమ సంఘం తిరుగులేని పోరాటం చేస్తుందని హెచ్చరించారు

# అనగనగా గీ ముంగట ఓ ఊరు ఉన్నది గాని, శిమ్మ చీకటిని ఈదుకుంట పోవాలె.

నేలకొండపల్లి పెద్ద ఊరే ఉన్నది మంది బగ్గనే ఉంటరు, పెద్దపెద్ద సార్లు, నాయకుల సుత ఉన్నరు, ఊరు కు పెద్ద రోడ్డే ఉన్నది, రోడ్డు నడిమెట్ల డివైడర్ గూడ ఏసింద్రు

# వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 300 మందిపై కేసులు నమోదు




సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 28 (పీపుల్స్ న్యూస్) :
వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 300 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు మాట్లాడుతూ వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 259 ద్విచక్ర వాహనదారులు,06 ఆటోలు,34 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయన్నారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 245 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,- 30 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, - 25 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం లో 251 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.00 మందికి జరిమానా, జైలు శిక్ష, 00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 251 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# రైతు ఆశీర్వాద సభకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది రావద్దు.

■ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

■ జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి.





ఖమ్మం/మధిర/జూన్28/(పీపుల్స్ న్యూస్)
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..


-ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు వేయించాలి.
-మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు




మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 28 (పీపుల్స్ న్యూస్)
దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉంటుందని, ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు పిలుపునిచ్చారు. పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరానికి ఆమె హాజరై, స్థానిక వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి అశ్రద్ధ లేదా అపోహలకు లోను కాకుండా తమ పిల్లల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఒకప్పుడు దేశాన్ని పట్టిపీడించిన పోలియోను కేవలం నిరంతర చుక్కల మందు పంపిణీ ద్వారానే నియంత్రించగలిగామని, ఆ పట్టుదలను ఇలాగే కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో విడతలోనూ ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ మళ్లీ చుక్కలు వేయించడం సురక్షితమని, ఇది పిల్లల్లో రోగనిరోధక శక్తిని మరింత పటిష్టం చేస్తుందని ఆమె వివరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. మొగుళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ఒక్క రికార్డు కూడా మిస్ అవ్వకుండా వంద శాతం పోలియో చుక్కల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. ఎండలను, వానలను లెక్కచేయకుండా ప్రతి ఇంటికీ తిరుగుతూ వైద్య సేవలు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను ఆమె కొనియాడారు. అలాగే బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ప్రయాణాల్లో ఉన్నవారు సైతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

■ డాగ్ స్క్వాడ్ బృందం కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలన









గోవిందరావు పేట ( పసర) ములుగు జిల్లా ప్రతినిధి 28. (పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోవిందరావు పేట మండలంలోని చల్వాయి, గ్రామాల్లో కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించింది. యువత ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా వంటి నిషేధిత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. దుకాణదారులకు ఎస్సై తాజుద్దీన్ అవగాహన కల్పిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా తదితర వస్తువులను విక్రయించవద్దని హెచ్చరించారు. అలాంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు, యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతలకు కొండంత అండగా ప్రజా ప్రభుత్వం.

**◆రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**◆ఈనెల 30న చింతకాని మండలంలో 'రైతు ఆశీర్వాద సభ' చింతకాని మండలంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్ల ను పరిశీలించిన మంత్రి**





**ఖమ్మం/ జగన్నాధపురం/మధిర /జూన్ 28/(పీపుల్స్ న్యూస్)**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్ర జా ప్ర తి ని ధు లు , ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాల ను అధికారులతో కలిసి సమ గ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రమదానం

**-స్వచ్ఛ భారత్‌కు గ్రామస్తుల బాట**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/జూన్28**

పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజం అనే నినాదంతో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు ముందుకు కదిలారు. స్వయంగా తమ ఇంటి ముందున్న వీధులను, మురుగు కాలువలను వారే శుభ్రం చేసుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయాన్నే చేతిలో ఊడ్చే చీపుర్లు, పారలు పట్టుకుని వీధుల్లోకి వచ్చిన ప్రజలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామస్తుల ఈ కృషితో మల్లారెడ్డిపేటలోని ప్రధాన వీధులన్నీ సరికొత్తగా మారాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ, పరిసరాలను అద్దంలా తీర్చిదిద్దినారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత. అందరూ కలిసి శ్రమిస్తేనే మన గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపడతాం అని గ్రామస్తులు ఉత్సాహంగా తెలిపారు.

# అలియాబాద్‌లో పల్స్ పోలియో కార్యక్రమం



**అలియాబాద్ 18వార్డు జూన్ 28**

అలియాబాద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన 18వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్

అలియాబాద్, జూన్ 28: జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ 18వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఏ చిన్నారినీ ఈ కార్యక్రమానికి దూరం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్స్ పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయి

**◆సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్.**







**కుత్బుల్లాపూర్ : జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**

పల్స్ పోలియో చుక్కలు పిల్లల భవిష్యత్తు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ అన్నారు. ఆదివారం రోడా మేస్త్రి నగర్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ మాట్లాడుతూ జీరో వయస్సు నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండు, రైల్వే స్టేషన్లు లలో పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని తెలిపారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన ఇంజ మహేష్ మాదిగ



**రాజాపేట జూన్ 28 ():**

రాజాపేట మండలం, కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఇంజ మహేష్ మాదిగ మహా జననేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆదివారం హైదరాబాదులోని అంబర్పేట్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. మహేష్ మాదిగ మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో మాదిగ ఉద్యోగుల ప్రమోషన్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో చింతిగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శక్" ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ మొదటి బ్యాచ్ ప్రారంభం

**మల్కాజ్‌గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 28 (పీపుల్స్ న్యూస్) : '**

'మీ సురక్ష" అనే ప్రధాన కార్యక్రమం కింద "మార్గదర్శక్" ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ మొదటి బ్యాచ్‌ను మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి నేతృత్వంలో మల్కాజ్‌గిరి సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ప్రారంభించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు , ఇతర బలహీన వర్గాల వారికి సంస్థాగత సహాయాన్ని సకాలంలో అందించడం, భద్రతా కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా సామాజిక మద్దతు వ్యవస్థలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమానికి మహిళా భద్రతా విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. ఉషా రాణి, ఎంకెఎస్సీ కన్వీనర్ లతా రామ్ సుబ్ర మణ్యం, మహిళా ఫోరం మాజీ జాయింట్ సెక్రటరీ నందితా నారాయణ్, మహిళా ఫోరం జాయింట్ సెక్రటరీ అర్చన మన్నే, మహిళా ఫోరం చీఫ్ కోఆర్డినేటర్; తదితరులు హాజరయ్యారు. మెడ్చల్ జిల్లా, సఖి ఓఎస్‌సి I & II సహాయక సంస్థకు చెందిన పి. పద్మావతి, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎంకేఎస్‌సి అసోసియేట్ డైరెక్టర్ ఎం. సావిత్రిలు పాల్గొన్నారు. మహిళల భద్రతను నిర్ధారించడంలో సమాజ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను వక్తలు నొక్కిచెప్పారు. ఆపదలో ఉన్న వ్యక్తులను తగిన సంస్థాగత సహాయక వ్యవస్థల వైపు నడిపించడంలో బాధ్యతాయుత పౌరుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. బాధితులను పోలీసు అధికారులు, న్యాయ సేవలు, కౌన్సెలింగ్ కేంద్రాలు , అత్యవసర సహాయక యంత్రాం గాలతో అనుసం ధానించడానికి, రెఫరల్ గైడ్‌లుగా వ్యవహరి ంచడానికి వాలం టీర్లకు సలహా ఇవ్వబడింది. మార్గదర్శక్ ఇనిషియేటివ్ శిక్షణ పొందిన కమ్యూనిటీ వాలంటీర్ల ద్వారా ఆప దలో ఉన్న వ్యక్తులకు , అధికారిక సహాయక వ్యవస్థలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి ప్రయత్నిస్తుంది. మార్గనిర్దేశం చేయడంతో పాటు, మార్గదర్శిక్‌లు మహిళల భద్రత, సైబర్ భద్రత, చట్టపరమైన హక్కులు , అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్‌లపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ నమూనాను అనుసరిస్తుంది. ఇది మొత్తం భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి , అవసరంలో ఉన్న వారికి సకాలంలో సహాయం అందించడానికి మల్కాజ్‌గిరి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా పోలీసులను , పౌర సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువస్తుంది.






# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం: సర్పంచ్ మెండు రత్నమాల



**రాజాపేట జూన్ 28()**

పోలియో రహిత సమాజ నిర్మిద్దామని బసంతాపురం సర్పంచి మెండు రత్నమాల అన్నారు. ఆదివారశీ బసంతాపురం గ్రామంలో జాతీయ పోలియో నివారణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తి రెడ్డి ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజుగౌడు , కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి వార్డు సభ్యులు ఉపేందర్ రెడ్డి , కవిత బాలకృష్ణ గౌడ్ , ముల్కలపల్లి రమేష్ , వడ్లకొండ రాములమ్మ, వడ్లకొండ మాధవి సురేష్ లు వాలంటీర్ ముల్కలపల్లి సౌజన్య ,గ్రామ ప్రజాప్రతినిధులు మండల వైద్యాధికారి అంగన్వాడీ టీచర్, వడ్లకొండ శివ,భీమగని భూదయ్య గ్రామస్థులు,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."

# పల్స్ పోలియో ప్రారంభించిన సర్పంచ్ :పయ్యావుల

**రాజపేట జూన్ 28):**

బొందుగుల గ్రామంలో పల్స్ పోలియో ప్రోగ్రాం ను గ్రామ సర్పంచ్ పయ్యావు ఎలయ్య చేతుల మీదిగా ఆదివారం ప్రారంభించడం జరిగింది. 0 న్నుడి 5 సంవత్సరాల పిల్లలు ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేసుకోవాలని తెలియజేయడం జరిగింది, పోలియో వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్త గా పోలియో చుక్కలు వేయించుకోవాలని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా భారీ సెల్లార్ తో నిర్మాణం చేపడుతున్న పట్టించుకోని సెక్షన్ ఆఫీసర్ ముఖేష్ సింగ్.

- బహదూర్ పల్లి లో సెల్లార్,+04 నిర్మాణంలో సెక్షన్ ఆఫీసర్ ముఖేష్ సింగ్ వాటా ఎంత.!?
- ఆయనను అడిగేదెవరు.. కడిగేదెవరు!?
- అక్రమంగా సెల్లార్ మరో 2 అంతస్తులు నిర్మాణం ప్లాట్ నెంబర్ 90,91.








**కుత్బుల్లాపూర్ : జూన్ 28 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోని బహదూర్ పల్లి లో నీ సెల్లార్, +04 నిర్మాణాలు చేపడుతున్న సెక్షన్ ఆఫీసర్ అటువైపు కూడా తొంగి చూడకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. కొద్దిపాటి పర్మిషన్లు ఉన్న నిర్మాణా అపైకే ముడుపులు వసూలు చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ అసలు తీసుకున్న అనుమతులు +02 అక్రమంగా సెల్లార్ మరో 2 అంతస్తులు నిర్మాణం చేశాడంటే అధిక మొత్తంలో చేరాల్సిన వారికి చేరీ ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ అధికారి హయాంలో చాలామంది నిర్మాణం దారులు సెక్షన్ ఆఫీసర్ ఎప్పుడు ఎప్పుడు వెళ్ళిపోతారని ఎదురుచూపులు చూస్తున్నారని తెలిపారు. అయితే ఉన్నతాధికారులు. అండదండల పుష్కలంగా ఉన్నాయని, ఆయన అక్రమంగా సంపాదించే సంపాదనలో అంతో ఇంతో పై స్థాయి అధికారులకు చేరుతూ ఉండటంతో ఇంతకాలం మనుగడ సాగిస్తున్నాడని విమర్శలు ఉన్నాయి. అడ్డగోలుగా అక్రమార్జన చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోకపోవడంతోనే దీనికి బలం చేకూరుతుంది. అధికారికి వేతనం అంత ముఖ్యం కాదు... ఎందుకంటే వేతనం కంటే పది రెట్లు బ్యాక్ డోర్ నుండి ముడుపులు వస్తుంటాయి. ఇప్పటికిప్పుడు ఉద్యోగం వదిలేసిన రెండు తరాలు కూర్చొని తినేంత ఇప్పటికీ సంపాదించినట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని దర్జాగా ఉందా చేసుకుంటూ రెండు చేతులతో ఆర్థిస్తున్న అధికారిపై చర్యలు ఎవరు తీసుకుంటారు. ఆయనను అడిగేదెవరు... కడిగేదెవరు.

# బాలయ్యనగర్ లో ఘనంగా పల్స్ పోలీయో కార్యక్రమం





**కుత్బుల్లాపూర్,జూన్ 28 (పీపుల్స్ న్యూస్) :**
జాతీయ పల్స్ పోలీయో సందర్భంగా ఆదివారం గాజులరామారం డివిజన్ పరిధిలొని బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నాగేష్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఆశ వర్కర్ సబిత, లావణ్య, వాలంటర్ అక్షయ కమిటీ సభ్యులు సిహెచ్ సాయిలు, సునీల్ కుమార్ వర్మ , పి గంగయ్య, ఆర్ శ్యాంసుందర్, ఈ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం

- అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్





**అడ్డగుట్ట,జూన్ 28 (పీపుల్స్ న్యూస్) :**
చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేయాలని ఆమె సూచించారు. తల్లి దండ్రులు బాధ్యత తీసుకొని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇంచార్జ్ డాక్టర్ మౌనిక, సూపర్వైజర్ అరుణ కుమారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్య మనోహర్, మోహన్, మహమ్మద్,ప్రవీణ్, దేవయ్య పాల్గొన్నారు.

# వార్తలు రాసేవారు - ప్రసారాలు చేసేవారు జర్నలిస్టులే

- సుప్రీం కోర్ట్ కీలక వ్యాఖ్యలు



ఇకపై కావాలనే కక్ష్యతో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్టులపై అక్రమ కేసులు చెల్లనేరవు:సుప్రీం కోర్ట్ శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసులా లేక నిజ నిరూపణ కేసులా అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీసులపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.



**బెల్లంపల్లి: జూన్ 29.** ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లి తండ్రుల బాధ్యతనీ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో, బూడిదిగడ్డ బస్తీలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పోలియో వ్యాధి అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపేదని, ప్రభుత్వాలు చేపట్టిన నిరంతర పల్స్ పోలియో కార్యక్రమాల ఫలితంగా, నేడు దేశం పోలియో నిర్మూలన దిశగా విజయవంతంగా ముందుకు సాగుతోందని అన్నారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలనీ, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సేవను ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యవంతమైన పోలియో రహిత తెలంగాణ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణల ఆద్యుడు పీవీ నరసింహారావు చిరస్మరణీయుడు: పోచంపల్లి రమణారావు



**జూన్ 28౹ ౹హైదరాబాద్**
భారత ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, బహుభాషా కోవిదుడు, భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అన్నారు.పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఆదివారం ఎల్బీనగర్ పరిధిలోని అల్కాపురి కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ, పీవీ నరసింహారావు దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మహానేత అని కొనియాడారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టడం, నెక్లెస్ రోడ్డుకు ‘పీవీ మార్గ్’గా నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పీవీ నరసింహారావు పేరుతో ఒక జిల్లాను ప్రకటించాలని, అలాగే ఆయన చిరస్మరణీయ సేవలకు గుర్తింపుగా ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందరరావు, ప్రచార కార్యదర్శి గూడ జయరాం, నరసింహారావు, మామిడాల మధుకర్‌రావు, సీనియర్ జర్నలిస్ట్ అక్కినేపల్లి పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా యత్నం.. ప్రకృతి విధ్వంసంపై చర్యలు తీసుకోవాలి:తీర్థాల కొమురెల్లి డిమాండ్

**మంథని.**ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూ శివారులో ఉన్న 617 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎర్రమట్టిని తరలించి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తీర్థాల కొమురెల్లి ఆరోపించారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టను తవ్వి ఎర్రమట్టిని తరలిస్తున్నారని తెలిపారు. అనంతరం అదే మట్టిని ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేసి గుట్టను చదును చేస్తూ ఆక్రమణకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించకుండా ప్రకృతి సంపదను దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన విమర్శించారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని విక్రయిస్తూ అక్రమంగా వేలాది రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా, గ్రామపంచాయతీ పరిధిలోని మానేరు నుంచి కూడా అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రకృతి సంపదను దోచుకుంటున్నారని తెలిపారు.ఈ అక్రమాలపై రెవెన్యూ, గనుల శాఖ, పోలీసు శాఖ, జిల్లా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురెల్లి డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు, పర్యావరణం, ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్




**దిల్లీ : జూన్ 28,** :లి పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.!!సుప్రీం కోర్ట్

లి ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసా రాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసు లు చెల్లనేరా వు: సుప్రీం కోర్ట్ లి శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరి ష్కారం కొరకు 7 రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని ,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీస్ లపై వేటు

తప్పదు:సుప్రీం కోర్ట్.

# జులై 1వ తేదీ నుంచి ఐదు కీలక మార్పులు

**దిల్లీ : జూన్ 28,** జులై 1వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఐదు ప్రధాన మార్పులు అమల్లోకి రానున్నాయి. ఎల్పీజీ సిలిండర్, విమాన ఇంధన ధరలను చమురు సంస్థలు సవరించనున్నాయి. కియా, టాటా కార్ల ధరలు 2 శాతం వరకు పెరగనున్నాయి. హెచ్ఎఫ్సీ రెగాలియా గోల్డ్ కార్డ్ లాంజ్ నిబం ధనలు మారుతుండగా, ఆధార్లో ఈమెయిల్ ఐడీని ఉచితంగా అప్డేట్ చేసుకునే సదుపాయాన్ని




యూఐడీఏఐ కల్పించనుంది.

# కోనాపురం పంచాయతీ కార్యదర్శి షేక్ సాహిద్ పాషాను సత్కరించిన గ్రామస్తులు




**-చెన్నారావుపేట మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా షేక్ సాహిద్ పాషా...**

**చెన్నారావుపేట: 28 జూన్ :**
వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సాహిద్ పాషాను ఆదివారం సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి శాలువాతో సత్కరించారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఎన్నికల్లో షేక్ సాహిద్ పాషా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. షేక్ సాహిద్ పాషా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనకు ఈ గౌరవ పదవి దక్కడం అభినందనీయమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసిం హారావు లు, జిపిఓ బిక్షపతి, వార్డు సభ్యులు పోతు రా జు లిట్టు, ఉప్పునుతుల లింగమూర్తి చారి, గ్రామస్తులు ఆవుల రాములు, కల్లేపు రా జశేఖర్, గొటుకుల సంపత్, కీసరి రమేష్, అన్నే బోయిన రాకేష్, దొంతి మధు, పురం మల్ల య్య, గ్రామ కారోబర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాపర్‌ను తరచూ తీసుకుంటే మెదడు ఆరోగ్యం పదిలం.. అధ్యయనాల్లో వెల్లడి..

మెదడు ఆరోగ్యాన్ని కాపాడడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శరీరానికి అవసరమైన సూక్ష్మ ఖనిజాల్లో ఒకటైన కాపర్ (రాగి) మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఇప్పటికే తెలిసిన విషయమే. తాజాగా వెలువడిన ఓ ప్రయోగాత్మక అధ్యయనం ప్రకారం, నియంత్రిత మోతాదులో కాపర్‌ను ఉపయోగించడం వల్ల మెదడులో పేరుకుపోయే హానికరమైన ప్రోటీన్లను తగ్గించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, దీనిని ప్రస్తుతం చికిత్సగా పరిగణించరాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అల్జీమర్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల్లో మెదడులో విషపూరిత ప్రోటీన్లు పేరుకుపోవడం ప్రధాన కారణంగా భావిస్తారు. ఈ ప్రోటీన్లు మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని దెబ్బతీసి జ్ఞాపకశక్తి, ఆలోచనా



సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తాజా ప్రయోగశాల అధ్యయనంలో నియంత్రిత మోతాదులో కాపర్ ఇవ్వడం వల్ల మెదడు కణాల మధ్య సమాచార ప్రసారం మెరుగు పడటంతోపాటు హానికరమైన ప్రోటీన్ల ప్రభావం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. మెదడు పనితీరుకు కీలకం..కాపర్ శరీరానికి చాలా తక్కువ మోతాదులో అవసరమయ్యే సూక్ష్మ ఖనిజం. ఇది మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్ల పనితీరును బాధ్యతలు నిర్వహిస్తుంది.

# కోనాపురం గ్రామంలో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట: 28 జూన్ :**
వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన రూ. 10 లక్షల అంచనా వ్యయంతో వివో బిల్డింగ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన రాయిని ఆవిష్కరించారు. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం కింద రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా పూర్తి చేసిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా మా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కోనాపురం గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం అని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్



మండల నరసింహారావులు, పిడి డిఆర్డిఏ నాగ పద్మజ, డిపిఎం వరలక్ష్మి, ఏపీఎం తిలక్ గౌడ్, ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి భాగ్యం, కోశాధికారి కవిత, సిసి బాబు, కట్టయ్య మాణిక్యం, వివోఏ రమేష్, సుజాత, హైమ, అంజలి శ్రీరామాఆంజనేయ వివో అధ్యక్షులు పుష్ప, శాంత కుమారి, మహిళా సంఘం సభ్యులు, వార్డు సభ్యులు హేమలత, కళ్యాణి, భాగ్యలక్ష్మి, సుజాత, లిట్టు, లింగమూర్తిచారి, కాంగ్రెస్



పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మండల నాయకులు వీరారెడ్డి, వెంక టరెడ్డి, శ్రీనివాస్, కోనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మల్ల య్య, రవి, బ్రహ్మయ్య, సంపత్, సదానందం, శ్రీనివాస్, అశోక్, సదయ్య, రాకేష్, మల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

**- కోనాపురంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం**
**- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన గ్రామ సర్పంచ్ మైదం రాకేష్...**

**చెన్నారావుపేట: 28 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఆదివారం విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిం చబడ ింది. ఈ కార్యక్రమానికి కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి అధికారికంగా ప్రారంభించారు. గ్రామంలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలనే సంకల్పంతో వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఉదయం నుంచే ప్రత్యేక బూత్‌లను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ.. "మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని" పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉచితంగా



అందిస్తున్న ఈ పోలియో చుక్కలు ఎంతో సురక్షితమైనవని, నొప్పిలేనివని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో 0 నుంచి 5 సంవత్సరాల వయసుగల ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో ప్రతి ఇంటికీ సమాచారం అందించామని తెలిపారు. పోలియో కేంద్రానికి రాలేకపోయిన వారి కోసం, సోమవారం మరియు మంగళవారం రోజుల్లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నేరుగా ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని సర్పంచ్ వివరించారు. గ్రామాన్ని వంద శాతం పోలియో రహిత గ్రామంగా మార్చడానికి ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె. సాహెబ్ పాషా, ఉప సర్పంచ్ మండల నరసింహారావులు, స్థానిక వార్డు సభ్యులు లిట్టు, ఎంఎల్ హెచ్పి దయకుమారి, ఏఎన్ఎం శ్వేత, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, రమాదేవి, వార్డు సభ్యులు, తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామ మందిరం అవకతవకలపై మోదీ మౌనం వీడాలి: సిపిఐ

**వనపర్తి, జూన్ 28 (పీపుల్స్ న్యూస్) :** అయోధ్య రామ మందిరం నిర్మాణంలో విరాళాలలో జరిగిన అవకతవకలపై ప్రధాని మోదీ మౌనం వీడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి సిపిఐ జిల్లా ఆఫీసులో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. రామ మందిర నిర్మాణం కోసం ప్రపంచవ్యాప్తంగా విరాళంగా పంపిన సొమ్ము గోల్మాల్ జరిగిందని, హుండీ సొమ్ము చోరీ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న సిట్ వేసి చేతులు దులుపుకున్నారని, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాముని పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నిధుల గోల్మాల్పై సిబిఐ విచారణ చేపట్టకుండా చివరకు రాముడిని కూడా మోసం చేశారన్నారు. అనేక విషయాలపై మాట్లాడుతున్న నరేంద్ర మోడీ రామ మందిరం విరాళాల్లో అవకతవకలు, ఉండి డబ్బు చోరీపై నరేంద్ర మోడీ, బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపటం లేదన్నారు. బిజెపి నేతల తెర వెనుక పాత్ర లేకుండా ఇవన్నీ జరగమన్నారు. ఈ సంఘటనల్లో రామ మందిరం ప్రధాన పూజారి, ట్రస్ట్ చైర్మన్ వంటి ముఖ్యులను వదిలేసి సామాన్య ఉద్యోగులనే బాధ్యులను చేయటం దారుణం అన్నారు. యుద్ధం వచ్చిందని పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని ఫలితంగా అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గాయని, మరి దేశంలో ఎప్పుడు తగ్గిస్తారని ప్రశ్నించారు. దేశంలో ఏక పార్టీ పాలన తెచ్చేందుకు నిస్సిగ్గుగా ప్రలోభాలకు గురిచేసి ప్రాంతీయ పార్టీలను చీల్చి ఎంపీలను పార్టీలో చేర్చుకోవడం దుర్మార్గమన్నారు. పశ్చిమ బెంగాల్లో టీఎంసీ, మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన పార్టీలను చీల్చారని, త్రిపురలో అనామక పార్టీలో ఇతర పార్టీల ఎంపీలు చేరటం వెనుక బిజెపి పాత్ర ఉందన్నారు. సర్ పేరుతో కోట్లాది సామాన్య ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. సర్ కోసం ఇచ్చే పత్రాలు నింపటం సామాన్యులకు రాదని, వారి ఓట్లను




తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతు భరోసా రెండు విడతలు ఎగ్గొట్టారని, ఒక విడత రెండు ఎకరాలకు మాత్రమే వేశారని ఇప్పుడు మళ్లీ ఈనెల 30వ తేదీన ఖాతాల్లో రైతుబంధు వేస్తామని చెబుతున్నారని ఎన్ని ఎకరాలకు వేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున నాలుగు లక్షల ఇండ్లు మంజూరు చేశామంటున్నారని, అందులో ఎన్ని పూర్తయ్యాయో ఎన్ని పెండింగ్ ఉన్నాయో స్పష్టం చేయాలని కోరారు. గత పాలకుల తీరులోనే కాంగ్రెస్ పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులకు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం జూలై 10న వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసుల వద్ద ధర్నా ఉందని జులై ఆరవ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఇదే విషయమై ధర్నా ఉందని విజయవంతం చేయాలన్నారు. జూలై 10 ,11, 12 తేదీల్లో వనపర్తి లో ఉమ్మడి జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి తదితరులు హాజరవుతున్నారని విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్ ,రమేష్, మోష, నరసింహ శెట్టి, శ్రీహరి, గోపాలకృష్ణ, శేఖర్, శివకుమార్, కురుమయ్య పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ లో వైభవంగా కరాటే బ్లాక్ బెల్ట్ అవార్డు ప్రధానోత్సవం

**ఎల్బీనగర్ జూన్ 28** :మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని అమ్మదయ కాలనీలో గల "ఇబుకి డోజో కరాటే ఒ ఫిట్‌నెస్" అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం బ్లాక్ బెల్ట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అకాడమీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సెన్సీ అరుణ్ కాయల నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకకు విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్ సతీష్, నటులు రిషిబా, అలెక్స్ హాజరయ్యారు. వారితో పాటు నటులు రిషిబా, అలెక్స్ లు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి సందడి చేశారు. ఈ వేడుకలో మాస్టర్లు బి. రాము, ఏ. సతీష్, శ్రీనివాస్ లు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కరాటేలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాజ్ ప్రచంద్ర రెడ్డి, నయనిక, భావన లతో పాటు పలువురు విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్' లతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, ఆత్మరక్షణ నైపుణ్యాలు అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి ఫైట్ మాస్టర్ సతీష్ మాట్లాడుతూ.."నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా విద్యార్థులకు, మహిళలకు ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరం. కరాటే అనేది కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక వికాసానికి, క్రమశిక్షణకు ఎంతో తోడ్పడుతుంది. ఈ రోజు బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బ్లాక్ బెల్ట్ అనేది ముగింపు కాదు, ఇది ఒక సరికొత్త ప్రయాణానికి ఆరంభం. విద్యార్థులందరూ ఇలాగే కష్టపడి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి." అని అన్నారు. నిర్వాహకుడు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సెన్సీ అరుణ్ కాయల మాట్లాడుతూ.."మా ఇబుకి డోజో అకాడమీ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, గౌరవం మరియు శారీరక శక్తి పెంపొందించడమే మా ముఖ్య ధ్యేయం. తల్లిదండ్రులు తమ పిల్లలను కరాటే వైపు ప్రోత్సహించడం అభినందనీయం. ఈ రోజు మా విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించడం మా అకాడమీకి గర్వకారణం. కార్యక్రమానికి విచ్చేసి మా విద్యార్థులను




ఆశీర్వదించిన ఫైట్ మాస్టర్ సతీష్, నటులు రిషిబా, అలెక్స్ మరియు మాస్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు కాలనీ

# స్వయంగా వండిచ్చిన సినీ టీవీ కళాకారులు సేవ కార్యక్రమంలో పాల్గొన్న జబర్దస్త్ శాంతి కుమార్ విజయభాస్కర్



**హైదరాబాద్ జూన్ 28 :**బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ మరియు అమ్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారుఈ సేవా కార్యక్రమంలో నటుడు విజయభాస్కర్ జబర్దస్త్ కళాకారుడు శాంతి కుమార్ గాయకుడు శ్రీకాంత్ రెడ్డి నటుడు సీఎన్ రెడ్డి, జర్నలిస్టు స్వామి ముద్దం మహేష్ చింతల వాలంటీర్లుగా పాల్గొని స్వయంగా ఆహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలి పారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారుఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు

# హత్తిని జీపీలో, ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



- **సర్పంచ్ సెగం భారతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జూన్ 28**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం పరిధిలోని హత్తిని గ్రామపం చాయతీలో యుపిఎస్ పాఠశాలలో ఉదయం 8 గంటలకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సేగం భారతి,ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, గ్రామ ప్రముఖులు,మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభిం చారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ 0-5 వయస్సు గల పసిపాపల అందరికీ పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని,ఇది జీవితంలో ముఖ్యమైన అంశమని తప్పనిసరి పరిస్థితిలో అందరూ మాతృమూర్తులు సహకరించి,పిల్లలకు పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, అంగన్వాడీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సౌజన్య హాస్పిటల్ ప్రారంభం..

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి
- ప్రభుత్వ విప్ ఉ కురుపాం ఎమ్మెల్యే..

**పార్వతీపురం మన్యం :జూన్ 28**
:పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో సాయిబాబా ఆలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సౌజన్య హాస్పిటల్ ను ఆదివారం నాడు డాక్టర్ పి.బి.పి.ఆర్. నాయుడు (నాని) ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ముఖ్య అతి థులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు, వివిధ విభాగాలు,



అత్యవసర వైద్య సేవలను పరిశీలించిన ఎమ్మెల్యేలు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందుబాటులో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని అన్నారు. పార్వతీపురం మన్యం ప్రాంత ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ సౌజన్య హాస్పిటల్ స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సేవలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, రాష్ట్ర ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, నాయకులు మద్రాపు పురుషోత్తం నాయుడు, నంగిరెడ్డి మధుసూదన్ రావు, పోట్నూరు వెంకటనాయుడు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, జియ్యమ్మవలస మండల కన్వీనర్ జోగి భుజంగరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఎస్ఆర్ఐ అవగాహన సదస్సు ఓటు హక్కులపై ప్రజలకు సూచనలు



**ఎల్బీనగర్ జోన్ 28**
కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు నిర్వహించిన ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన కార్య్ర కమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రజ లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పి ంచారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావడానికి అవసరమైన పత్రాలను సమర్పించాలని ఎవరికైనా సమ స్యలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికా రులను సంప్రదించాలని సూచించారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు చేర్పులు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారస పార్టీ నాయకులు ఇటికల యాదగిరి,దీప్ లాల్,మహమ్మద్ యాసిన్,బిఎల్ ఓ అనిత స్థానిక ప్రజలు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పొందారు

# బొజ్జ తారకం జయంతి సందర్భంగా ఘన నివాళులు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 28**
పేదల పాలిటి దేవుడిగా, పౌర హక్కుల ఉద్యమంలో అగ్రగామిగా, అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన ప్రముఖ న్యాయవాది, సామాజిక ఉద్యమకారుడు బొజ్జ తారకం...జూన్ 28న ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా న్యాయవాది రేగు మహేశ్వరరావు మాట్లాడుతూ, బొజ్జ తారకం చూపిన మార్గం సమాజానికి శాశ్వత స్ఫూర్తి అని అన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించడం, బాధితుల పక్షాన నిలబడడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గొంప ప్రకాష్ రావు మాట్లాడుతూ, బొజ్జ తారకం ఆశయాలు నేటి తరానికి దిక్సూచిలాంటివని అన్నారు. ఆయన నేర్పిన విధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు.
పాల్వల్స్ రామ లక్ష్మణరావు మాట్లాడుతూ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం బొజ్జ తారకం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పౌర హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ స్ఫూర్తి కోసం ఆయన చూపిన మార్గంలోనే తాము ముందుకు సాగుతామని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "గురువు బొజ్జ తారకం నేర్పినట్లు సమస్యలపై రాజీపడకుండా పోరాడాలి. ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తూ ఆయన ఆశయ సాధనకు అంకిత భావంతో పనిచేస్తాం. అదే మా గురువుకు నిజమైన నివాళి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, యువకులు, అభిమానులు పాల్గొని బొజ్జ తారకం సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు తీసుకెళ్లాలని, సమాజంలో ప్రతి బలహీన వర్గానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు.

# 29 నుంచి జనసేన కమిటీల అభ్యర్థులు సేకరణ కార్యక్రమం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 28,**జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు అరకు పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్సీ నాగబాబు అధ్యక్షతన నిర్మాణ సారథుల సంచార సేకరణ కమిటీ ద్వారా అభ్యర్థుల జాబితాలు తీసుకోనున్నారు వీరిలో అరకు పార్లమెంట్ అబ్జర్వర్ టీం సాలూరు నియో జక వర్గం సభ్యులు గా పార్టీ నియమించిన పట్నాన మురళి, పొట్టా శేఖర్ లు అభ్యర్థుల యొక్క పూర్తి వివరాలు సేకరించి అరకు కమిటీకి తద్వారా పవన్ కళ్యాణ్ కు అందజేయనున్నారు. కావున,పార్లమెంట్ కమిటీ, అసెంబ్లీ కమిటీ,మండల కమిటీ,గ్రామ కమిటీ లాంటి కమిటీలలో చేరడానికి ఆసక్తి అనుభవం కలిగిన వారు పార్టీలో మొదటి నుండి పనిచేసిన వారు జనసేన పార్టీపై ఆసక్తి వున్న ఇతర పార్టీల వారు పై జనసేన పార్టీ నిర్మాణ సారథుల కమిటీలలో మీ వివరాలు నమోదు చేసుకోండి తద్వారా జనసేన పార్టీలో నాయకులుగా మారి ప్రజలకు సేవ చెయ్యండి అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరియు అరకు పార్లమెంటరీ ఎక్సజీక్యూటివ్ మెంబర్ కె. శివకృష్ణ (జనసేన శివ ) తెలిపారు.

# కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- **సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా డోంగ్రె సంతోష్ ఏకగ్రీవ ఎన్నిక**

**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జూన్ 28,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ పట్టణంలోని వాసవి భవన్‌లో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఒక ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో జిల్లా సర్పంచులందరూ ఏకాభిప్రాయంతో నూతన కమి టీని ఎన్నికోవడం నిర్వహించారు.జిల్లా సర్పంచుల సంఘము నూతన కార్య వర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు.

**- నూతన కార్యవర్గ వివరాలు:**
జిల్లా అధ్యక్షులు: డోంగ్రే సంతోష్ప్రధాన కార్యదర్శి: జాబరి రవీం



దర్‌కార్యనిర్వాహక అధ్యక్షులు: బెండారే కృష్ణాజి ఉపాధ్యక్షులు: కుమ్ర వందన, చంకాపురే రజక్క, దుర్గం బుచయ్య, పంద్రం సురేష్ సహాయ కార్యదర్శులు: సిడాం విజయలక్ష్మీ, పోయాం రేణుక,కోశాధికారిగా:- రాయిసిడం వినోద్

**- సర్పంచుల హక్కుల కోసం పోరాడుతాం:**
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, సర్పంచుల హక్కులు, సంక్షేమం కోసం ఈ సంఘం నిరంతరం పోరాడుతుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం సభ్యులు బుర్స పోచయ్య జిల్లాలోని వివిధ మండలాల, గ్రామాల సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంనిర్వహించమని.అనంతరం అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

- **వచ్చే నెలలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శ్రీకారం**
- **గ్రంథాలయాలకు పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం-**
- **రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు**
- **సందర్శన యాత్రను జెండా ఊపి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, జూన్ 28,**ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా అమరావతి అతిపెద్ద సెంట్రల్ లైబ్రరీ నిర్మాణ పనులకు జూలైలో శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. కవులు, రచయితల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రంథాలయాల సందర్శన యాత్ర జరిగింది. తొలుత ఈ బస్సు యాత్రను సివిల్ కోర్టుల వద్ద ఉన్న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయం వద్ద ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాల ప్రాశస్త్యాన్ని నేటి తరం వారికి తెలియజేసే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఇటువంటి యాత్ర చేపట్టడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు రచయితలకు అందజేసేందుకు తానెప్పుడు సిద్ధంగా ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీబీఎఫ్ఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ... గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రచయితల పుస్తకాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అమరావతిలో సకల సౌకర్యాలతో విశాలమైన సెంట్రల్ లైబ్రరీ నిర్మాణ పనులకు జూలైలో శంకుస్థాపన చేస్తామని రెండేళ్లల్లో పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. గ్రంథాలయాల ప్రస్తుత స్థితి మార్పు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచంద్, సాహితీ వేత్తలు గుమ్మా సాంబశివరావు, వేముల హజరత్తయ్య గుప్తా, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మయ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు. యాత్ర ఉద్దేశాలను ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం




ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాశ్ సభకు వివరించారు. ఈ సందర్భంగా చెన్నాప్రగడ శర్మ రచించిన కవిత్వం కురిసింది కవితా సంకలనం, ఎం.ఎస్.వి. ప్రసాద్ రచించిన ఆవకాయ్ శతకం, ఎస్.ఆర్. పృధ్వి రచన ఆరుద్ర సప్తతి ఉత్సవం పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం బస్సుల్లో కవులు, రచయితలు బయలు దేరి నగరంలోని ఠాగూర్ గ్రంథాలయం, రామ్మోహన్ లైబ్రరీ, హనుమంతరాయ గ్రంథాలయం, సర్వోత్తమ గ్రంథాలయాలను సందర్శించి వాటి విశిష్టతలను అక్కడ పుస్తకాలను పరిశీలించారు. ముగింపు వేడుకల్లో పలువురు పాల్గొని వారి సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం తరఫున ప్రభుత్వ ఉగాది పురస్కార విజేత గబ్బిట దుర్గాప్రసాద్‌ను సత్కరించారు. అతిథులు, కవులు, రచయితలకు సంస్థ పక్షాన ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమాలను సంఘ ప్రతినిధులు నానా, సోమేపల్లి వశిష్ట, శర్మ సీహెచ్. రాజశేఖర్ పాణిగ్రాహి, కోపూరి పుష్పాదేవి, చింతా లక్ష్మీ సుజాత, వేలూరి సుధారాణి తదితరులు పర్యవేక్షించారు.

## హుజూరాబాద్‌లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అఖండ భజనలు




**హుజూరాబాద్, జూన్ 28**
హుజూరాబాద్‌లోని అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం "నీ గానమే నా ప్రాణం" అనే నినాదంతో అఖండ భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమాన్ని హుజూరాబాద్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. గాజుల కుమార్, దేవస్థానం కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బుర్ర నటరాజ్, కన్నందురై రాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50 భజన బృందాలు పాల్గొని భక్తిరసాన్ని పంచాయి. ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి అధ్యక్షుడు దేశ్‌పాండ్య మాట్లాడుతూ ప్రజలను భక్తిమార్గం వైపు మళ్లించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా దేవాలయాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, అయ్యప్ప భక్తులు, భజన బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయ భవనానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



**ఇల్లందకుంట, జూన్ 28**
ఇల్లందకుంట మండల కేంద్రంలో నూతన తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, డీసీసీ అధ్యక్షుడు సత్యం, హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి ఓడితల ప్రణవ్ మంత్రుల దృష్టికి విషయం తీసుకెళ్లి కృషి చేశారని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే నిర్లక్ష్యమే ఎక్కువగా కనిపించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమారంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న విక్టరీ బాబు



**హసన్ పర్తి జూన్ 28**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా భీమారం మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో సంగాల విక్టరీ బాబు ఆకుల కుమార్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జననం నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత భారత నిర్మాణానికి అందరూ సహకరించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరోజ, సువర్ణ, మెడికల్ షాప్ యజమాని గట్టు హేమచంద్ర వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

**జల్లి జూన్ 28।**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లో గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాట సుధాకర్ మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. గతంలో పోలియో కారణంగా అనేక మంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని, అలాంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ప్రభుత్వం ప్రతి ఏడాది పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు.




# జమ్మికుంటలో అక్రమ నిర్మాణాలపై తీవ్ర విమర్శలు

**జమ్మికుంట జూన్ 28।**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు సాగుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఒక విధంగా తీసుకుని, నిర్మాణాలు మాత్రం మరో విధంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా జమ్మికుంట మున్సిపాలిటీలో పలువురు బిల్డర్లు, యజమానులు జిం3 అనుమతులు తీసుకుని జిం4, జిం5 అంతస్తులు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా పార్కింగ్ స్థలాలను పూర్తిగా ఆక్రమించి, సెట్‌బ్యాక్ నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని సమాచారం. దీనివల్ల భవిష్యత్తులో ప్రజలకు ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పట్టణ కేంద్ర ప్రాంతాల్లో



రహదారుల వెడల్పు తగ్గిపోవడం, అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాలు లేదా అంబులెన్స్‌లు వెళ్లేందుకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాల కారణ ంగా ట్రాఫిక్ సమస్యలు పెరిగినట్లు తెలుస్తోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నా యని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కేవలం ఫైళ్లకే పరిమితమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరుతున్నారు. జమ్మికుంటలో పెరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారం ఎటు దారి తీస్తుందో చూడాలి.

# పి.ఆర్.సి ని ప్రకటించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్**

**హనుమకొండ**
రాష్ట్రంలో పేరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. 28 జూన్ రోజున వరంగల్ జిల్లా కార్యాలయం లో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, పెండింగ్ బిల్లులు, డి.ఎ లను వెంటనే క్లియర్ చేస్తామని, పి.ఆర్.సి ని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ మూడు సంవత్సరాలు గడిచినా సమస్యలు అలాగే కొనసాగడం శోచనీయమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు, డి.ఎ లు, పి.ఆర్.సి ప్రకటించాలని, సి.పి.ఎస్ ను రద్దు చేయాలని, 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ అంశాలను సిలబస్ నుండి తొలగించడం, మూఢ విశ్వాసాలను పెంపొందించే విధంగా, విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించే




విధంగా ఉన్న నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి 2020) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘంగా ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ అలుపెరుగని కృషి చేస్తున్నామన్నారు. గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కింద వేతనాలు చెల్లించాలని , కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు ఉపాధ్యక్షులు నామోజు శ్రీనివాస్, కోశాధికారి రవూఫ్ కార్యదర్శులు కొంగర రవీందర్, కె.రమేష్, జి విజయ్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ టి.వి.సత్యనారాయణ, మండల బాధ్యులు ఈగ చంద్రశేఖర్, పి .కుమారస్వామి, ఈ.రాజి రెడ్డి, డి.రవీందర్, బి.మల్సూర్, వి.సంపత్, నర్సింగరావు ,అరవింద్ శివ ప్రసాద్, విజయ్ యన్ కుమారస్వామి, దుద్యాల రవీందర్, రాజేష్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ కార్యాలయంకు నిధుల మంజూరు పై హర్షం

**- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

**(ఇల్లంతకుంట**
ఇల్లంతకుంట మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2016లో ఇల్లంతకుంట మండలం ఏర్పాటైనప్పటికీ, ఇప్పటివరకు తహసిల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో దేవస్థానానికి చెందిన కళ్యాణ మండపంలో కార్యాలయం కొనసాగుతోందని తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్ తిరుమల తిరుపతి దేవస్థానం అతిథి గృహంలో కొనసాగుతున్న పరిస్థితిని గుర్తు చేశారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు చొరవతో ఇల్లంతకుంట నూతన తహసిల్దార్ కార్యాలయ భవనానికి నిధులు మంజూరు కావడం మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల ప్రజల



తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 107 నూతన తహసిల్దార్ కార్యాలయాలు, 10 ఆర్డీవో కార్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్, గోలి కిరణ్, కాంగ్రెస్ నాయకులు మారపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో భారీ అగ్నిప్రమాదం.

**- లక్ష్మీ మెస్ పూర్తిగా దగ్ధం**

**పెద్దపల్లి జూన్ 28**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నారాయణస్వామి నగర్‌లో ఆదివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీ మెస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగి హోటల్ పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆదివారం కావడంతో మెస్ యజమానులు హోటల్‌కు సెలవు ప్రకటించి మూసివేశారు. సాయంత్రం సుమారు 4.30గంటలసమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ పమాదంజరిగి ఉండవచ్చనిప్రాథమికంగా భావిస్తున్నారు. మంటల ధాటికి హోటల్ ముందు ఏర్పాటు చేసిన కట్టెల పందిరి, రేకుల షెడ్డుపూర్తిగాకాలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. హోటల్‌లో ఉన్న గ్యాస్ సిలిండర్ల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయని, భారీ శబ్దాలతో హోటల్‌లోనిసామగ్రిపూర్తిగాకాలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. హోటల్ యజమాని పరమేశ్వర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. సుమారు రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉండవచ్చని అంచనా వేశారు. సమాచారం అందుకున్న వెంటనే పెద్దపల్లి అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలు సమీపంలోని ఇళ్లకు వ్యాపించకుండా అప్రమత్తంగా వ్యవహరించి, సుదీర్ఘ శ్రమ అనంతరం మంటలను పూర్తిగా అదుపులోకి



తెచ్చారు. చుట్టుపక్కల నివాస గృహాలు కొంత దూరంలో ఉండటంతో ప్రమాదం మరింత పెద్ద స్థాయికి చేరకుండా తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు, అగ్నిమాపక అధికారులు విచారణ చేపట్టారు.

## లగేజీ ప్యాకప్.. ఇక చాలురా బాబు ఇంటికెళ్లు




భారత టీ20 జట్టులో స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సుదీర్ఘకాలంగా అవకాశాలు పొందుతున్నా ఆకట్టుకోలేకపోతున్న వాషింగ్టన్ సుందర్ ఫామ్ సెలెక్టర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ తరపున బ్యాటర్‌గా పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో బాధ్యతారహితమైన షాట్ ఆడి వికెట్ పారేసుకోవడమే కాకుండా, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 2017లో అరంగేట్రం చేసిన సుందర్, ఇప్పటివరకు 61 అంతర్జాతీయ టీ20లు ఆడినా ఎక్కడా తనదైన ముద్ర వేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో 2028 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ సుందర్ స్థానాన్ని భర్తీ చేయగల ముగ్గురు అద్భుతమైన ఆటగాళ్లపై కన్నేసింది. ఆ ముగ్గురు ఎవరో ఇప్పుడు చూద్దాం.

1. అనుకుల్ రాయ్: దేశీ టోర్నీల సంచలనం.. ఝార్ఖండ్ స్టార్ ఆల్‌రౌండర్ అనుకుల్ రాయ్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. గత సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఏకంగా 18 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున బౌలింగ్‌తో పాటు అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ మెరుపులు మెరిపించాడు. వాషింగ్టన్ సుందర్ తరహాలోనే స్పిన్ వేయగల, దిగువ వరుసలో వేగంగా పరుగులు రాబట్టగల సామర్థ్యం అనుకుల్ సొంతం. భారత జట్టుకు కావలసిన అసలైన లోయర్-ఆర్డర్ హిట్టర్ మరియు వికెట్ టేకింగ్ ఆప్షన్‌గా అనుకుల్ రాయ్ సరిగ్గా సరిపోతాడు. ఇండియా-ఎ జట్టులో నిలకడగా రాణిస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన యువ ఆటగాడు హర్ష్ దూబే. ఇప్పటికే టెస్టు, వన్డే జట్లకు ఎంపికైన ఈ విదర్భ ఆల్‌రౌండర్, టీ20ల్లోనూ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నాడు. ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ హర్ష్ దూబే ప్రతిభను నమ్మి వరుసగా అవకాశాలు ఇచ్చాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో కేవలం 6.35 ఎకానమీతో బౌలింగ్ చేసి పరుగులను కట్టడి చేయడంలో తనేంటో నిరూపించుకున్నాడు. సుందర్‌కు ప్రత్యామ్నాయంగా సుదీర్ఘకాలం ం సేవలందించగల సత్తా ఈ యువకుడికి ఉంది.

## వాడిని నమ్మితే ఇజ్జత్ పాయే

టీ20 ప్రపంచకప్ గెలిచిన అహంకారంతో ఐర్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమై 34 పరుగుల తేడాతో ఐర్లాండ్ చేతిలో చారిత్రాత్మక ఓటమిని చవిచూసింది. ఈ ఘోర పరాజయం తర్వాత భారత నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.పిచ్ 180 పరుగులది కాదు.. బౌలర్లే సర్వనాశనం చేశారు..!మ్యాచ్ ముగిసిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ తమ ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమేనని కుండబద్దలు కొట్టాడు. ఈ పిచ్ అంత పెద్ద స్కోరుకు అనుకూలమైనది కాదని, పక్కా ప్రణాళికలు లేకుండా బౌలింగ్ చేయడం వల్లే ఐర్లాండ్ భారీ స్కోరు సాధించిందని అన్నాడు. ఈ పిచ్‌పై 140 కంటే ఎక్కువ పరుగులు సాధించడం చాలా కష్టమని, బౌలర్లు క్రమశిక్షణ తప్పడం వల్లే చేతులు ఎత్తేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడుపవర్‌ప్లేలో బౌలర్లు బాగానే రాణించి రెండు వికెట్లు తీసినప్పటికీ, మిడిల్ ఓవర్లలో (మధ్య ఓవర్లలో) ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయామని అయ్యర్ అంగీకరించాడు. గ్రౌండ్ బౌండరీలు చిన్నగా ఉన్నాయని తెలిసి కూడా స్ట్రెయిట్ షాట్లు ఆడేలా బౌలర్లు బంతులు వేశారని, దానిని ఐర్లాండ్ బ్యాటర్లు పూర్తిగా అనుకూలంగా మార్చుకుని పరుగులు రాబట్టారని అసహనం వ్యక్తం చేశాడు. ఐర్లాండ్‌ను 140 పరుగులకే కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని సులువుగా ఛేదించేవాళ్లమని అభిప్రాయపడ్డాడు.ప్రసిద్ధ్ కృష్ణ, సుందర్ చెత్త బౌలింగ్.. సగం స్కోరు వీళ్లదే..!టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 182 పరుగుల భారీ స్కోరు చేసింది. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ 36 బంతుల్లో 50 పరుగులతో చెలరేగాడు. భారత బౌలర్లలో ఇద్దరు ప్లేయర్లు దారుణంగా విఫలమై జట్టు ఓటమిని శాసించారు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 57 పరుగులు సమర్పించుకోగా, స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ వేసిన ఒకే ఒక్క ఓవర్లో ఐర్లాండ్ బ్యాటర్లు 19 పరుగులు పిండుకున్నారు. ఐర్లాండ్ చేసిన మొత్తం స్కోరులో దాదాపు సగం పరుగులు ఈ ఇద్దరి బౌలింగ్ లోనే రావడం గమనార్హం.ఇది కూడా చదవండి: కెప్టెన్‌గా తొలి మ్యాచ్.. ఆ చెత్త లిస్ట్‌లో నంబర్ 1గా శ్రేయాస్.. నెక్ట్స్ పేరు చూస్తే ఫ్యాన్స్ హర్ట్ అవ్వాల్సిందే?అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం.. మిగతా వారంతా




అట్టర్ ఫ్లాప్..!

183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మొదటి ఓవర్లో 16 పరుగులు వచ్చినప్పటికీ, రెండో ఓవర్ తొలి బంతికే సంజూ శాంసన్ (5) అవుట్

## సచిన్ రికార్డ్ బ్రేక్ చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్.




ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. లిస్ట్-ఎ ( క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని దాటి.. ఈ ఘనత సాధించిన ఐదో భారతీయ బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తన ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో రోహిత్ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం విశేషం.లక్నోలోని ఏకానా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ళ్ఖుఎఱబఎ) వేదికగా బుధవారం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిరుగులేని ఓపెనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రోహిత్.. వన్డే, డొమెస్టిక్ వన్డేలతో కూడిన 'లిస్ట్-ఎ' క్రికెట్‌లో ఏకంగా 14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. ఈ అద్భుతమైన ఫీట్ సాధించిన ఐదో ఇండియన్ బ్యాటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు.ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో హిట్‌మ్యాన్ మార్క్ రికార్డు..ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తనదైన శైలిలో సిక్సర్ బాది 14,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టాడు. ఇన్నింగ్స్ 4వ ఓవర్ మూడో బంతికి ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ వేసిన 141.3 కిలోమీటర్ల వేగంతో కూడిన షార్ట్ పిచ్ డెలివరీని రోహిత్ అంతే వేగంగా అంచనా వేశాడు. తన ఫేవరెట్ 'పుల్ షాట్' (్రబశ్రీశ్రీ రాష్ట్రశీ) తో మిడ్-వికెట్ మీదుగా బంతిని బౌండరీ అవతలికి తరలించాడు. ఈ సిక్సర్‌తో స్టేడియం మొత్తం మారుమోగిపోగా, రోహిత్ కెరీర్‌లో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది.సచిన్ రికార్డు బద్దలు.. కోహ్లీ తర్వాత రోహితే..!

లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. కేవలం 345 ఇన్నింగ్స్‌ల్లోనే రోహిత్ ఈ ఘనత సాధించగా.. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ (348 ఇన్నింగ్స్‌లు) రికార్డును ఆయన బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 290 అగ్రస్థానంలో ఉన్నాడు.సచిన్ టెండూల్కర్: 21,999 పరుగుల

మ్యాచ్ విశేషాలు.. పవర్‌ప్లేలో భారత్ హవా.. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ ఈ మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం (ఐవఎబ్) చేయగా.. కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ తిరిగి ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి వచ్చారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను అవుట్ చేయడం ద్వారా ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ తన కెరీర్‌లో మెయిడెన్ వన్డే వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నంగ్యాలియా ఖరోటే అద్భుతమైన క్యాచ్‌తో జైస్వాల్‌ను పెవిలియన్

## రూ.1.02 లక్షల లోపు అత్యుత్తమ మైలేజీనిచ్చే స్కూటర్లు



మీరు ప్రయాణానికి సరసమైన, అందమైన, మంచి మైలేజీ ఇచ్చే స్కూటర్ కోసం చూస్తున్నట్లయితే ఇవి తెలుసుకోవాల్సిందే. మార్కెట్లో ఎన్నో స్కూటర్ కంపెనీలు, వందలాది ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు) ఉండటంతో ప్రతిరోజూ అనేక కొత్త మోడళ్లు పరిచయం అవుతుండటంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇలాంటి వాతావరణంలో మీరు ఆఫీసు ఉపయోగం కోసం ఒక వాహనాన్ని కొనాలని చూస్తున్నారా? అయితే ఈ వాహనాల గురించి తెలుసుకోవాల్సిందే. యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ాాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయి.యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ాాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూౄ పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

బెర్గ్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూౄ పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

## బంగారం ధరలు మరోసారి ఢమాల్..

బంగారం కొనుగోలు చేసేవారికి భారీ ఊరట. గోల్డ్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాక గోల్డ్ రేట్లు డౌన్ అవుతున్నాయి. గత వారంలో భారీగా కుప్పకూలగా.. ఈ వారం ప్రారంభంలో కూడా కుప్పకూలాయి. సోమవారం పసిడి ధరలు స్వల్పంగా పతనమయ్యాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ మొదలైన క్రమంలో ధరలు తగ్గడంతో కొనుగోలుదారులు ఎగిరి గంతేస్తున్నారు. సోమవారం దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..?



-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 దగ్గర ట్రేడవుతోంది.

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,33,890గా ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,360 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు ర.1,35,990గా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 వద్ద ట్రేడవుతోంది.

-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,220 వద్ద కొనాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,34,040 వద్ద ట్రేడవుతోంది

-ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890గా ఉంది.

సిల్వర్ రేట్లు ఎలా..?

-ముంబైలో కేజీ సిల్వర్ ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది

-హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.2,54,900గా ఉంది

-చెన్నైలో కేజీ సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది

-బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది.

## ఒక్కో సిలిండర్‌పై డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంతో తెలుసా



ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ మీరు ఆన్‌లైన్‌లో బుక్ చేయగానే.. డెలివరీ బాయ్ మీ ఇంటికి డోర్ డెలివరీ చేస్తాడు. డెలివరీ బాయ్‌కు మీరు టిప్ రూపంలో ఎంతోకొంత ఇస్తూ ఉంటారు. రూల్స్ ప్రకారం డెలివరీ బాయ్‌కు అదనంగా ఎటువంటి రుసుం ఇవ్వాల్సిన పని లేదు. మీరు చెల్లించే బిల్లులోనే డెలివరీ ఛార్జీలు కలిపి ఉంటాయి. అయినా డెలివరీ బాయ్ డిమాండ్ చేయడంతో చాలామంది అదనంగా ఇస్తూ ఉంటారు. అయితే మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? డెలివరీ బాయ్‌కు జీతం ఎంత ఉంటుంది..? ఒక్కో గ్యాస్ డెలివరీ చేసినందుకు ఎంత కమిషన్ వస్తుంది? ఒక్కొ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీకి ఎంత కమిషన్ వస్తుంది..? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంత..?

గ్యాస్ సిలిండర్ ఇంటింటికి డెలివరీ చేసే కార్మికులకు ప్రాథమిక జీతంతో పాటు ప్రతి సిలిండర్ డెలివరీపై కమీషన్ వస్తుంది. ఇక గ్యాస్ ఏజెన్సీలు కూడా అమ్మిన ప్రతి సిలిండర్‌పై స్థిరమైన కమీషన్ ఉంటుంది. డెలివరీ కార్మికులకు ఒక్కొ సిలిండర్ డెలివరీపై సుమారు రూ.20 నుండి రూ.30 వరకు కమీషన్ ఉంటుంది. ఎక్కువ సిలిండర్లు డెలివరీ చేస్తే కమిషన్ కూడా పెరుగుతుంది. డెలివరీ చేసేవారికి గ్యాస్ ఏజెన్సీ నుండి నెలకు రూ.5 వేల నుండి రూ. 10 వేల వరకు జీతం ఉంటుంది. ఇక ప్రతీ సిలిండర్ డెలివరీపై వచ్చే సంపాదన చూస్తే.. నెలవారీ ఆదాయం సాధారణంగా రూ.15 వేల నుండి రూ.25 వేల మధ్య ఉంటుంది. రోజుకు సగటున సుమారు 25 నుండి 40 సిలిండర్లను డెలివరీ చేస్తారు. దీంతో రోజువారీ సంపాదన రూ.700 నుండి రూ.వెయ్యి వరకు ఉంటుంది.గ్యాస్ ఏజెన్సీలకు కమిషన్ ఎంత..?

గ్యాస్ ఏజెన్సీలు లేదా పంపిణీదారులు విక్రయించే ప్రతి ప్రామాణిక 14.2-కేజీల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్‌పై సుమారు రూ.73.8 కమీషన్ వస్తుంది. ఈ మొత్తాన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఏజెన్సీకి నిర్ణయిస్తాయి. ఈ కమిషన్ వినియోగదారులు చెల్లించే ధరలో చేర్చబడుతుంది. 5 కేజీల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీలు సుమారుగా రూ.36.54 సంపాదిస్తాయి. 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్‌పై వారికి లభించే కమీషన్‌లో దాదాపు సగంగా చెప్పవచ్చు. ఇలా గ్యాస్ డెలివరీ బాయ్, గ్యాస్ ఏజెన్సీలకు ప్రతీ సిలిండర్ డెలివరీపై

